ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 02.01.2025 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. **ONDC** వ్యవస్థ చిన్న వ్యాపారాలను బలోపేతం చేయడానికి ఈ-కామర్స్‌లో విప్లవాత్మక మార్పులను తీసుకురావడానికి ఎంతగానో దోహదపడిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ఢిల్లీలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.
3. మహారాష్ట్రలో తీవ్రవాద నాయకురాలు తారక్కతో సహా 11 మంది నక్సలైట్లు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో లొంగిపోయారు.
4. దేశ ఉత్తర, ఈశాన్య ప్రాంతాల్లో తీవ్రమైన చలి పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి.

----------------------

**PM-ONDC**

ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ONDC - చిన్న వ్యాపారాలను బలోపేతం చేయడానికి ఈ-కామర్స్‌లో విప్లవాత్మక మార్పులకు దోహదపడిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వ్యాపార సంపదను మరింత పెంచడంలో ఇది కీలక పాత్ర పోషిస్తోందని సామాజిక మాధ్యమ పోస్ట్ లో మోదీ అన్నారు.

వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ  మన దేశంలో ఈ-కామర్స్ ను సులభతరం చేయాలనే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం 2021లో ONDCని ప్రారంభించిందని చెప్పారు. గత మూడేళ్లలో అనేక మైలురాళ్లను అధిగమించామని, నెట్‌వర్క్ లో చిరు వ్యాపారుల కోసం ఒక  యంత్రాంగాన్ని సృష్టించడం ద్వారా వ్యాపారాలు, ముఖ్యంగా చిన్న పరిశ్రమలకు సాధికారత కల్పించామని అన్నారు. అమ్మకందారులు, కొనుగోలుదారుల మధ్య అంతరాన్ని తగ్గించడం ద్వారా ONDC దేశ ఈ-కామర్స్ రంగంలో విప్లవాత్మక మార్పులను కొనసాగిస్తోందని   గోయల్ చెప్పారు.

**NSD**

--------------------------------

**PM- DELHI PROJECTS**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ఢిల్లీలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. దేశ రాజధానిలోని అశోక్ విహార్‌లో జెజె క్లస్టర్ల నివాసితుల కోసం కొత్తగా నిర్మించిన సుమారు 1700 ఫ్లాట్‌లను ప్రారంభించి, అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తారు. JJ క్లస్టర్‌ల నివాసితులకు సరైన సౌకర్యాలతో కూడిన మెరుగైన ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించడం ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం. నౌరోజీ నగర్‌లో వరల్డ్ ట్రేడ్ సెంటర్, సరోజినీ నగర్‌లో జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామోడేషన్ టైప్-II క్వార్టర్స్ అనే రెండు పట్టణ పునరాభివృద్ధి ప్రాజెక్టులను కూడా మోదీ ప్రారంభిస్తారు. అంతేకాకుండా, ద్వారకలో దాదాపు 300 కోట్ల రూపాయలతో నిర్మించిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కార్యాలయ భవన సముధాయాన్ని కూడా ప్రధాన మంత్రి

ప్రారంభిస్తారు. ఇందులో కార్యాలయాలు, ఆడిటోరియం, అధునాతన డేటా సెంటర్, సమగ్ర నీటి నిర్వహణ వ్యవస్థ వంటివి ఉన్నాయి. ఢిల్లీ యూనివర్సిటీలో 600 కోట్ల రూపాయల విలువైన మూడు కొత్త ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేస్తారు.

**NSD**

-------------------------------

**AMIT SHAH-BOOK RELEASE**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. 'జమ్మూ కాశ్మీర్ అండ్ లడఖ్ త్రూ ది ఏజెస్' పేరుతో రూపొందించిన ఈ పుస్తకం - జమ్మూ కాశ్మీర్ లడఖ్ గురించి తెలియజేస్తుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గౌరవ అతిథిగా హాజరవుతారు. ప్రముఖ రచయితలు, విద్యావేత్తలు, మంత్రిత్వ శాఖ అధికారులు ఇతర ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

**NSD**

--------------------------

**MAHARASHTRA - NEW YEAR RESOLUTION**

మహారాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులలో పఠనాశక్తిని ప్రోత్సహించే లక్ష్యంతో ఈనెల 1 నుండి 15 రోజుల ప్రచారాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించింది. మహారాష్ట్ర ఉన్నత, సాంకేతిక విద్యాశాఖ మంత్రి - చంద్రకాంత్ పాటిల్ ఈ విషయాన్ని తెలియజేస్తూ.. కళాశాల విద్యార్థులు తమ పాఠ్యపుస్తకాలు కాకుండా ఇతర పుస్తకాలను చదవమని కోరారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాలు పఠనానికి సంబంధించిన కార్యక్రమాలు, పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బృంద చర్చలు, కథలు చెప్పడం, పుస్తక చర్చలు, వర్క్ షాప్‌లు, పోటీలు, పుస్తక

సమీక్షల్లో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో వివిధ కార్యక్రమాలు ఉంటాయి. అంతే కాకుండా వివిధ స్థాయిలలోని కమిటీలు ప్రచారాన్ని పర్యవేక్షిస్తాయి. చివరిగా జరిగే ఒక ప్రత్యేక కార్యక్రమంలో తుది విజేతలను సత్కరిస్తారు.

**NSD**

-------------------------

**REPUBLIC DAY – TICKET**

ఈ సంవత్సరం గణతంత్ర దినోత్సవ కవాతు బీటింగ్ రిట్రీట్ కోసం టిక్కెట్ల విక్రయం ఈరోజు ప్రారంభమవుతుంది. న్యూఢిల్లీలోని సేన భవన్, శాస్త్రి భవన్, జంతర్ మంతర్, ప్రగతి మైదాన్, రాజీవ్ చౌక్ మెట్రో స్టేషన్లలో ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డును కౌంటర్లలో చూపించి టిక్కెట్లను కొనుగోలు చేయవచ్చని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. సామాన్య ప్రజలు కూడా aamantran.mod.gov.in వెబ్‌సైట్, ఆమంత్రన్ మొబైల్ యాప్ నుండి కూడా నేరుగా టిక్కెట్‌లను కొనుగోలు చేయవచ్చు. జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు టిక్కెట్ ధరలు 20 నుండి 100 రూపాయల వరకు ఉండగా, బీటింగ్ రిట్రీట్ రిహార్సల్‌కు 20 రూపాయలకు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి.

**NSD**

----------------------

**BHOPAL GAS TRAGEDY**

భోపాల్ గ్యాస్ దుర్ఘటన జరిగి 40 సంవత్సరాల గడిచిన తర్వాత, మూసివేసిన యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ నుండి 377 టన్నుల ప్రమాదకర వ్యర్థాలను తరలించే కార్యక్రమం గత రాత్రి ప్రారంభమైంది. భోపాల్‌కు 250 కిలోమీటర్ల

దూరంలో ధార్ జిల్లాలోని పితంపూర్ పారిశ్రామిక ప్రాంతానికి 12 సీల్డ్ కంటైనర్ ట్రక్కుల్లో విషపూరిత వ్యర్థాలను తరలిస్తున్నారు. ప్రమాదకర వ్యర్థాలను రవాణా చేసే వాహనాల కోసం గ్రీన్ కారిడార్‌ను రూపొందించామని భోపాల్ గ్యాస్ దుర్ఘటన సహాయ పునరావాస విభాగం డైరెక్టర్ స్వతంత్ర కుమార్ సింగ్ చెప్పారు.

**NSD**

------------------------

**MAHA-NAXAL**

మహారాష్ట్రలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలో నిన్న ఒక రోజు పర్యటనలో ఉన్న ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో, 11 మంది నక్సలైట్లు, తీవ్రవాద నాయకురాలు తారక్క గడ్చిరోలి పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన 11 మంది నక్సలైట్లలో 8 మంది మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. కాగా మహారాష్ట్రలో ఈ 11 మంది మీద కోటి రూపాయల కంటే ఎక్కువ నగదు పురస్కారం ఉంది. దండకారణ్య జోనల్ కమిటీ అధినేతగా 34 ఏళ్లుగా నక్సలైట్‌గా ఉన్న తారక్క నిన్న లొంగిపోయి జనజీవన స్రవంతిలోకి వచ్చారు. ఈ లొంగిపోయిన నక్సలైట్లందరికీ సాధారణ జీవితం గడపడానికి మహారాష్ట్ర ప్రభుత్వం 86 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించింది.

**NSD**

------------------------

**REV. IMD WEATHER**

ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన చలి నెలకొందని భారత వాతావరణ శాఖ తెలిపింది. పంజాబ్, హర్యానా, చండీగఢ్, మధ్యప్రదేశ్‌లలో కూడా ఈరోజు చలి పరిస్థితి మరింత తీవ్రమవుతుందని ఆ శాఖ హెచ్చరించింది. పశ్చిమ ఇరాన్‌పై

తుపాను ప్రభావం నెలకొనడంతో ఈ రోజు, రేపు పశ్చిమ హిమాలయ ప్రాంతంలో తేలికపాటి వర్షాలు, మంచు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉప-హిమాలయన్, పశ్చిమ బెంగాల్‌లలో ఈ రోజు రాత్రి వేళల్లో దట్టమైన పొగమంచు ఆవరించుకునే అవకాశం ఉంది. సిక్కిం, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలలో రాబోయే 2-3 రోజులలో దట్టమైన పొగ మంచు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. వచ్చే ఐదు రోజుల్లో వాయువ్య భారతదేశంలో కనిష్ట ఉష్ణోగ్రతలు 3 నుండి 5 డిగ్రీల సెల్సియస్‌లు పెరుగుతాయని, రాబోయే రెండు మూడు రోజుల్లో మహారాష్ట్రలో కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుండి 3 డిగ్రీల సెల్సియస్ పెరుగుతాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ నెలలో తూర్పు, వాయువ్య, పశ్చిమ మధ్య ప్రాంతాలలోని కొన్ని ప్రదేశాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని IMD డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహపాత్ర తెలిపారు.

**NSD**

-------------------------

**TRAINS-DELAYED**

దేశంలోని ఉత్తర ప్రాంతంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో అనేక రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఢిల్లీకి వెళ్లే 43 రైళ్లు ఐదు గంటలు ఆలస్యంగా నడుస్తున్నాయి. వీటిలో పద్మావతి ఎక్స్ ప్రెస్, కాళింది ఎక్స్ ప్రెస్, శ్రమశక్తి ఎక్స్ ప్రెస్, మహాబోధి ఎక్స్ ప్రెస్, ఆశ్రమ్ ఎక్స్ ప్రెస్, విక్రమశిలా ఎక్స్ ప్రెస్, కైఫియత్ ఎక్స్ ప్రెస్ రైళ్లు ఉన్నాయి. కాగా ప్రయాణికులు

రైల్వే స్టేషన్‌కు చేరుకునే ముందు తాజా పరిస్థితిని తెలుసుకుని ప్రయాణానికి సిద్ధమవ్వాలని రైల్వే శాఖ సూచించింది.

**NSD**

-------------------------

**SHUKLA MP-I 02-01-2025**

**REV. IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast cold day to severe cold day conditions at isolated places over Uttar Pradesh today. The weather department also predicted cold day conditions over Punjab, Haryana, Chandigarh and Madhya Pradesh today. **The IMD added that a western disturbance as a Cyclonic Circulation lies over west Iran which is likely to cause light to scattered rainfall and snowfall over Western Himalayan region today and tomorrow.**

According to IMD, dense fog conditions are likely to prevail in the night and morning hours of Himachal Pradesh, Rajasthan, Madhya Pradesh, Chhattisgarh, and Sub-Himalayan West Bengal today. Further, similar conditions are expected in Sikkim, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram and Tripura over the next 2-3 days.

The Met Department also predicted rise in minimum temperatures by three to five degrees celsius over Northwest India during the next five days and rise in minimum temperatures by two to three degrees celsius over Maharashtra during the next two-three days.

Briefing the media virtually yesterday, Director General of IMD, Mrutyunjay Mohapatra said that minimum temperatures are expected to be higher than normal in most parts of the country this month, except in some areas of the eastern, northwest, and west-central regions**.**

**BHANU/0731**

**SB DP-I**

**02.01.2025**

**TRAINS-DELAYED**

The movement of several trains is affected as dense fog has engulfed the northern region of the country, causing low visibility. According to

Indian Railways, as many as 43 Delhi-bound trains have been delayed by up to five hours. These include the Padmavat Express, the Kalindi Express, the Shramshakti Express, the Mahabodhi Express, the Ashram Express, the Vikramshila Express, and the Kaifiyat Express. Passengers are advised to check the latest status of the trains before arriving at the station to board them.

**BHANU/1003 HRS**

**SHUKLA::ANJALI MP-I**

**02.01.2025**

**MAHARASHTRA - NEW YEAR RESOLUTION**

In a statewide initiative, Maharashtra government has launched a 15-day campaign yesterday, from January 1 aimed at promoting reading culture among students. This is announced earlier by the Higher and Technical Education Minister of Maharashtra Chandrakant Patil when he assumed the charge. College students will be asked to read books other than their textbooks. The colleges and universities are instructed to hold events and competitions related to reading. Maharashtra Higher and Technical Education Department issued a government resolution (GR) providing detailed information about the 15-day campaign, which is now be held annually in January. According to the GR, this initiative will include various activities aimed at motivating students to read, such as group-reading sessions, story-telling, book discussions, workshops, competitions, and book reviews. Committees at various levels will oversee the campaign, ensuring that the activities are carried out effectively throughout the state. At a special event, the final winners of various activities will be honoured.

**Bhawana/MUMBAI/MAIL/0704**

**SB DP-I**

**02.01.2025**

**PM- DELHI PROJECTS**

Prime Minister Narendra Modi will inaugurate and lay the foundation stone of multiple development projects in Delhi tomorrow. He will inaugurate the around 1700 newly constructed flats for the dwellers of JJ clusters and also hand over keys to eligible beneficiaries in Ashok Vihar, in the national capital. The inauguration of newly constructed flats will mark

the completion of the second successful In-Situ Slum Rehabilitation Project by the Delhi Development Authority. The project is aimed at providing the residents of the JJ clusters with a better and healthier living environment equipped with proper amenities and facilities.

In the city, Mr. Modi will also inaugurate two urban redevelopment projects- the World Trade Centre at Nauroji Nagar and the General Pool Residential Accommodation (GPRA) Type-II Quarters at Sarojini Nagar. The World Trade Centre has transformed the area by replacing over 600 dilapidated quarters with state-of-the-art commercial towers, offering around 34 lakh square feet of premium commercial space with advanced amenities. The project incorporates green building practices, with provisions such as a zero-discharge concept, solar energy generation and rainwater harvesting systems. The GPRA Quarters include 28 towers that house over two thousand five hundred residential units, offering modern amenities and efficient use of space.

Besides, the Prime Minister will also inaugurate the Central Board of Secondary Education's Integrated Office Complex at Dwarka built at around 300 crore rupees. It includes offices, an auditorium, an advanced data centre, comprehensive water management system among others. He will lay the foundation stone of three new projects at Delhi University worth over 600 crore rupees. It includes an academic block in the Eastern Campus at Surajmal Vihar in East Delhi and an academic block in the Western Campus at Dwarka. It also includes building Veer Savarkar College in Najafgarh, having state-of-the-art education facilities.

**<><><><>DIWAKER/1059 HRS**

**SB DP-I 02.01.2025**

**PM-ONDC**

Prime Minister Narendra Modi has said that the Open Network for Digital Commerce ONDC has contributed to empowering small businesses and revolutionising e-commerce. In a social media post, Mr Modi said, it is playing a vital role in furthering growth and prosperity.

Commerce and Industry Minister Piyush Goyal said ONDC was launched in 2021 by the Modi Government with a vision to democratise e-commerce in India. He said that over the past three years, it has achieved numerous milestones and empowered businesses, especially small enterprises, by creating a level playing field for them on the network. Mr Goyal said that by bridging the gap between sellers and buyers, ONDC

continues to revolutionise the nation’s e-commerce landscape.

**<><>ANUPAM/1136 HRS**

**SHUKLA MP-I**
**02.01.2025**

**AMIT SHAH-BOOK RELEASE**

Union Home Minister Amit Shah will preside over a book release function in New Delhi today as the Chief Guest. Union Education Minister, Dharmendra Pradhan will be the Guest of Honour. Eminent authors, academicians, officials of the Ministry and other dignitaries will also be present at the event. The book, titled ‘Jammu Kashmir and Ladakh: Through the Ages’ seeks to present the story of Jammu Kashmir and Ladakh. It is presented in seven sections that cover over three thousand years of the region's history. Published in Hindi and English, this book is the result of collaborative efforts of the National Book Trust, India, and the Indian Council of Historical Research.

**CB/PIB/0347**

**SHUKLA MP-I**
**02.01.2025**

**BHOPAL GAS TRAGEDY**

Forty years after the Bhopal gas tragedy, the shifting of some 377 tons of hazardous waste began from the defunct Union Carbide factory last night for its disposal. The toxic waste is being shifted in 12 sealed container trucks to the Pithampur industrial area in Dhar district, 250 km away from Bhopal. 12 container trucks carrying the waste set off on a non-stop journey around 9 pm. Bhopal Gas Tragedy Relief and Rehabilitation Department Director Swatantra Kumar Singh that a green corridor was created for the vehicles transporting the hazardous waste. He said, around 100 people worked in 30-minute shifts since Sunday to pack and load the waste in trucks. Initially, some of the waste will be burnt at the waste disposal unit in Pithampur and the residue (ash) will be examined to find whether any harmful elements are left, Singh said. The smoke from the incinerator will pass through special four-layer filters so that the surrounding air is not polluted, he said.

Highly toxic methyl isocyanate (MIC) gas leaked from the Union Carbide pesticide factory on the intervening night of December 2-3, 1984, killing at least 5,479 people and leaving thousands with serious and long-lasting health issues. It is considered to be among the worst industrial disasters in the world.

Madhya Pradesh High Court on December 3 rebuked authorities for not clearing the Union Carbide site in Bhopal despite directions from Supreme Court and set a four-week deadline to shift the waste.

**VARIOUS SOURCES/0547**

**GAURAV:HC** **EP-I**
**01.01.2025**
**MAHA-NAXAL**

In Maharashtra, as many as 11 Naxalites, including a fierce Naxalite leader Tarraka, surrendered before the Gadchiroli police today in the presence of Chief Minister Devendra Fadnavis, who was on a day-long tour of the Naxal-affected district. Out of the 11 fierce Naxalites who surrendered, 8 were women and 3 were men. Tarraka, who is the head of the Dandakaranya Zonal Committee and an active Naxalite for the last 34 years, also surrendered today and returned to the mainstream. All of these surrendered Naxalites have been given financial assistance worth 86 lakh rupees by the state government to lead a normal life.
Meanwhile, during his Gadchiroli tour on the first day of the new year, the Chief Minister also inaugurated a bus service in the remote village from Aheri to Gardewada (गर्देवाडा) and a check post at Pengunda (पेनगुंडा) connecting the Chhattisgarh border. The Chief Minister also inaugurated the first phase of Lloyds steel industry at Konsari (कोनसरी) with an investment of 6,200 crore rupees and employment generation of over four thousand jobs.

<><>

**DHANANAJAY WANKHEDE/NAGPUR/MAIL/ 1936 HRS**

**SHUKLA** **MP-I**
**02.01.2025**

**REPUBLIC DAY - TICKET**

The sale of tickets for Republic Day Parade 2025 and Beating Retreat will commence today. The Defence Ministry said, the tickets can be purchased from the counters opened at Sena Bhawan, Shastri Bhawan, Jantar Mantar, Pragati Maidan and Rajiv Chowk Metro Station on production of Original Photo ID Card. The General public can also buy tickets directly from the website aamantran.mod.gov.in and Aamantran mobile app. The ticket prices are between 20 and 100 rupees for the Republic Day parade on 26th January, while for the Beating Retreat rehearsal, tickets will be available for 20 rupees.

**CB/DIPENDRA/0414**